## దుబ్బాకలో కేజీబీవీ భవన నిర్మాణానికి

# నిధులు మంజూరు చేయాలి

- **రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య**

**దుబ్బాక టౌన్, జనవరి 15 (ఆంధ్రప్రభ):** నియోజక వర్గ కేంద్రమైన దుబ్బాకకు కేజీబీవీ పక్క భవనంమంజూరు చేయాలని కోరుతూ బుధవారం హైద్రాబాద్ లో రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల విద్య సంస్థల సొసైటీ కార్యదర్శి వి ఎస్ ఆలగు వర్షిణి ని కలిసి కోరామని రాష్ట్రఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య తెలిపారు. దుబ్బాక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి దుబ్బాకలో కొనసాగుతున్న కేజీవీబీ పాఠశాలను సందర్శించామని తెలిపారు. అద్దె భవనంలో కాకుండ ఆ పాఠశాలకు పక్క భవనం కావాలని అందుకోసం ప్రభుత్వ కార్యదర్శి వి ఎస్ వర్షిణి ని కలిసి వివరించామని తెలిపారు. తన కోరిక మేరకు వెంటనే స్పందించిన వి ఎస్ వర్షిణి దుబ్బాకలో పక్క భవనం నిర్మాణం కోసం కావలసిని నిధులు మంజూరు చేస్తామ ని హామి ఇచ్చారని తెలిపారు. అందుకు ఆమెకు బక్కి వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు.



దుబ్బాక కేజీబీవీ భవనంకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ కార్యదర్శి వర్షిణి కోరిన బక్కి వెంకటయ్య

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

# ఒకే విడతలో చెల్లించాలి

- **డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**మిడిదొడ్డి, జనవరి 15(ఆంధ్రప్రభ) :** ఇందిరమ్మ అత్మీయ భరోసా కింద కూలీలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఒకే విడతలో చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. జిఓ నెం.42ను సవరించి ఒక ఎక రం లో పు వున్న ప్రతి కూలీ కుటుంబానికి ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకం కిం ద ఆర్థిక సహాయం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నందన రెండు విడతలో చెల్లిస్తే కూలీ కుటుంబాలు ఆరు వేల రూపాయలు నష్టపోతున్నందున ఒకే విడతలో 12 వేల రూపాయ ఆర్థిక సహాయం అందజేసి ఎన్నికల హమికి కట్టుబడి వుండాలన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు స్థానంలో అంబేద్కర్ ఆభయ హస్తం అమలులోకి తెచ్చి 12 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

## పట్నంవారం సమీపిస్తున్న

# చోద్యం చూస్తున్న అధికారులు

- **మౌలిక సదుపాయాలు కల్పించడంలో అలసత్వం**
- **సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి**



మాట్లాడుతున్న శెట్టిపల్లి సత్తిరెడ్డి

**కొమురవెల్లి, జనవరి 15(ఆంధ్రప్రభ) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలాదిమంది భక్తులు వస్తుంటారు జాతర సమీపిస్తున్న దేవాలయ అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో చోద్యం చూస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి పల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవీందర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 19న పట్నం వారం సందర్భంగా లక్షలాదిమంది భక్తులు కొమురవెల్లి దేవాలయానికి వస్తారు వారు ఉండడానికి దేవాలయ పరిసర ప్రాంతాలతో పాటు రామ్ సాగర్ వైపున కురుమ సత్రం దాటి వెళ్తారు చేర్యాల వైపున గోశాల దాటి వెళ్తారు. అయినాపూర్ వైపున ఎల్లమ్మ గుడి దాటి భక్తులు బోనాలు చేస్తుంటారు. కానీ ఆలయ అధికారులు వీధిలైట్లు గాని, మరుగుదొడ్లు గాని, మంచినీటి సౌకర్యం కానీ అక్కడి వరకు కల్పించకుండా కొంత దూరం వరకు మాత్రమే ఏర్పాటు చేశారు. దీనితో భక్తులు అనేక ఇబ్బందులు పడే అవకాశం ఉన్నది. భక్తుల నుండి కానుకల రూపంలో దేవాలయానికి ఆదాయం వస్తున్న మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఆలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. సత్వరమే అలసత్వం వీడి భక్తులకు సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నర్సింగరావు గెస్ట్ హౌస్ దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లీక్ కావడంతో మురుగునీరు రోడ్డుపై పోతున్న కనీసం పట్టించుకోవడంలేదని వెంటనే పూడ్చాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో బస్టాండ్ ప్రాంతం లోనీ ఓపెన్ ప్లేస్‌లలో భక్తుల సౌకర్యార్థం ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసేవారు కానీ ఇప్పుడు మాత్రం ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. జాతర సందర్భంగా అయినాపూర్ నుండి చేర్యాలకు పోవడానికి కాలువ రోడ్ అన్ని గుంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంది అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నది వెంటనే ఆ రోడ్డుపై గుంతలలో మట్టి పోసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ జాతరకు మాత్రం ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైనారు. అధికార పార్టీ నాయకులు జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లుగా ఏర్పాట్లు బాగా చేస్తున్నట్లుగా ఆర్భాటాలు చేస్తున్నారు. ఆర్భాటాలు మాని దేవాలయ అభివృద్ధిపైన భక్తులకు మౌలిక సదుపాయాలు ఏర్పాట్ల పైన దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో మండలకమిటీ సభ్యులు తేలు ఇస్తారి, ఒల్లంపల్లి సాయిలు, నీళ్ల బిక్షపతి, బక్కిలి బాలకిషన్, నాయకులు సార్ల యాదయ్య, తాడూరు భరత్, కర్రోళ్ల ఎల్లయ్య, ఆరుట్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



కొమురవెల్లి ఎస్ఐ రాజు, సిబ్బందితో కలిసి జిల్లా పరిషత్ హైస్కూల్ ఐనాపూర్ గ్రామంలో స్పోర్ట్స్ యువకులకు గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

-కొమురవెల్లి, ఆంధ్రప్రభ

## యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు

# టోర్నమెంట్‌లు దోహదపడతాయి

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి**

**మిడిదొడ్డి, జనవరి 15(ఆంధ్రప్రభ) :** యువతలో ఐక్యమత్యాన్ని పెంపొందించడంతో పాటు క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఏర్పాటు చేసిన డిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో దోహద పడిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో బిఆర్ఎస్ యువ నాయకుడు రంగమైన యాదగిరి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ధర్మారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ యువతలో నూతన ఉత్సాహాన్ని కలిగించిందన్నారు. సెల్ఫోన్లకే పరిమితమవుతున్న యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి యువకులందరినీ ఏకతాటిపైకి తీసుకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో 8 క్రికెట్ జట్లు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఫైనల్‌కు ఇరు జట్లు హోరాహోరీగా పోరాడి క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. గెలిచిన జట్టుతో పాటు రన్నరప్ జట్టుకు ప్రైజ్ మనీ, బహుమతులను అందజేశారు. యువత మంచి మార్గంలో నడిపించాలనే సంకల్పంతో యాదగిరి చేసిన ప్రయత్నంలో గ్రామస్తులతో పాటు యువకులు భాగస్వాములు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో ధర్మారం గ్రామ యువత క్రీడల్లో రాణించి మంచి గుర్తింపును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న తోట కమలాకర్ రెడ్డి


**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDAK DISTRICT AT : SANGAREDDY**
**IA No.2216 Of 2023**
**IN**
**A.S..No.98 OF 2018**

Between:
Veeramallaiah Goud and Others. ... Petitioners / Plaintiffs
And
Laxmaiah Goud and Others. ... Respondents /Proposed Parties/Defendants

To
**1.Karunakar Goud S/o. Late. Lakshmaiah Goud, Aged about 62 Years, Occ: Agriculture, R/o.Terpole Village, Kondapur Mandal, Sangareddy District.**
**2.Sunanda, W/o. Nagender Goud, Aged about 65 years, Occ: Housewife, R/o. Nalagandla Village, Patancheru Mandal, Sanga Reddy District.**
**3.Shobha D/o. Late. Lakshmaiah Goud, Aged 42 years, Occ: Housewife, R/o. Terpole Village, Kondapur Mandal, Sangareddy District.**

Notice is hereby issued pursuant to the order of the Hon'ble Principal District Judge, Sangareddy District in A.S. No.98 of 2018 filed Veeramallaiah Goud and Others against Laxmaiah Goud and others posted on 31-01-2025 for your appearance at 10-30 a.m., on failure to appear before the court the matter will be decided by the Hon'ble court as per Law.

**SCHEDULE 'A' PROPERTY**
All that land bearing Sy. No. 18 admeasuring Ac 0-30 Gts located at Nandikandi Village, Sadashivpet Mandal, Medak District and bounded by: East: Land belongs to Ashok Goud, South: Vaagu, West: Neighbours land, North: Road.

**SCHEDULE 'B' PROPERTY**
All that land bearing Sy. No. 629 admeasuring Ac 0-23 Gts located at Nandikandi Village, Sadashivpet Mandal, Medak District and bounded by: East: Land of Naikoti Eswarappa, South: Land of Kasula Vari Pentaiah, West: Land of Golla Balraj, North: Land of Narsimha Rao Joshi.

(BY THE ORDER OF THE COURT)
**RAMAKRISHNA K.**
**SITARAMA RAO KULKARNI**,Advocates
# Plot No. 73, GA-I, SBH Colony, Saidabad, Hyderabad


## అంతర్జాతీయ సదస్సులో సిద్దిపేట యువతి



అంతర్జాతీయ సదస్సు దృశ్యం



సదస్సులో పాల్గొన్న సిద్దిపేట యువతి

**సిద్దిపేట బ్యూరో, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కర్నూలులో నాలుగు రోజుల పాటు జరిగిన ఇంటర్నేషనల్ సౌత్ ఏషియన్ పీస్ కాన్ఫ రెన్స్‌లో సిద్ది పేటకి చెందిన యువతి ఎంపికైనది. సిద్దిపేట పట్టణానికి చెందిన మూర్తి శ్రీహితారెడ్డి పాల్గొన్న సదస్సులో భూటాన్, నేపాల్, శ్రీలంక, ఆఫఘా నిస్తాన్‌కి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ రా ష్ట్ర ప్రాముఖ్యతను సదస్సులో వివ రించారు. తెలంగాణ రాష్ట్రం తర పున యువతీ యువకులతో కలిసి తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. నైపుణ్యాలను ప్ర దర్శించిన ఆమెను నేషనల్ యూ త్ ప్రాజెక్ట్ సౌత్ రీజినల్ కోఆర్డినేట ర్ కన్నె యాదవ రాజు సత్కరించి అభినందించారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 జనవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512913 | గండ్ల శ్రీనివాస్ | తండ్రి గండ్ల విట్టల్ | 7-52, సంజీవన్‌రావు పేట్, నారాయణ్‌ఖేడ్ మండలం, మెదక్, సంగారెడ్డి, తెలంగాణ-502286 | 05-09-2024 | 1391829.47 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్